క్లుప్తంగా

నీలగిరి వాసులకు అంబేడ్కర్ స్ఫూర్తి అవార్డులు



జోసఫ్‌కు అవార్డు అందజేస్తున్న దిశ గ్రామీణ సేవా సంస్థ ప్రతినిధులు

నల్లగొండ టౌన్: వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న జిల్లా కేంద్రానికి చెందిన బాదె జోసఫ్‌తో పాటు పట్టణానికి చెందిన మాచర్ల జయకర్, కె.ఆశీర్వాదంకు శనివారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో దిశ గ్రామీణ సేవా సంస్థ వేర్వేరుగా అంబేడ్కర్ స్ఫూర్తి అవార్డులను అందజేసింది. తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి బాలాచారి అవార్డులతోపాటు మెమెంటోలను అందజేసి సన్మానించారు. అంబేడ్కర్ ఆలోచన విధానం, ఆయన సిద్ధాంతంపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ.. వివిధ సమాజసేవా కార్యక్రమాలు నిర్వహించినందుకు అవార్డులకు ఎంపిక చేశారు.

పెండింగ్ వేతనాలు ఇవ్వాలి

నల్లగొండ టౌన్: ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు రావాల్సిన పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నారిఐలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఈ మేరకు కూలీలతో కలిసి వెళ్లి ఉపాధి హామీ డిప్యూటీ పీడీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బొజ్జ చినవెంకులు, దండెంపల్లి సరోజ, మారయ్య, రాములు, భిక్షం తదితరులు పాల్గొన్నారు.

అలరించిన కీర్తనలు

నకిరేకల్: అన్నమయ్య 615వ జయంతి సందర్భంగా నకిరేకల్‌లో అన్నమయ్య కళాసమితి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన అన్నమయ్య పద సుమార్చన కార్యక్రమం అలరించింది. చిన్నారులు అమెరికా డెన్మార్క్, హైదరాబాద్ నుంచి అంతర్జాలంలో అన్నమయ్య కీర్తనలు అలపించారు. 20 కీర్తనలు పాడి ఆకట్టుకున్నారు. వాఖ్యానం మాధవి చేసిన ఈ కార్యక్రమంలో సమితి నిర్వాహకులు, గురువు సుమలత, ఆత్మీయ అతిథులు కల్యాణి, పురుషోత్తమాచార్యులు పాల్గొన్నారు.

కార్మికులకు అన్నదానం



అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ చినవెంకట్‌రెడ్డి

చిట్యాల: శ్రీసత్యసాయి బాబ తల్లి ఈశ్వరాంబ వర్ధంతిని సత్యసాయి సేవా సమితి సభ్యులు శనివారం చిట్యాల మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఈశ్వరాంబ చిత్రపటానికి మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మున్సిపల్ కార్మికులకు ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆ సేవా సమితి ప్రతినిధులు మేడిశెట్టి అంజయ్య, చందా వెంకటేశ్వర్లు, మేడిశెట్టి ఝాన్సీ, చంద నాగలక్ష్మి, ఏళ్ల జ్యోతి, రజిని, వనమా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నేడు తేరట్‌పల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

చండూరు(గట్టుప్పల): గట్టుప్పల మండలంలోని తేరట్‌పల్లి గ్రామంలో ఆదివారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ప్రారంభించ నున్నారని బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ ఇడెం కైలాసం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల రైతులంతా ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

పురుషోత్తంరెడ్డి మరణం సీపీఎంకు తీరనిలోటు

నల్లగొండ టౌన్: మాలి పురుషోత్తంరెడ్డి మరణం సీపీఎంకు తీరనిలోటని సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. శనివారం శనివారం మాలి పురుషోత్తంరెడ్డి 2వ వర్ధంతి సందర్భంగా నల్లగొండలోని దొడ్డి కొమరయ్య భవన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడాడు. ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తుమ్మల వీరారెడ్డి, నారి ఐలయ్య, బండా శ్రీశైలం, పాలడుగు నాగార్జున, సయ్యద్‌హాషం, ఎండీ.సలీం, పి.నర్సిరెడ్డి, సత్తయ్య, తుమ్మల పద్మ, కొండ వెంకన్న, సరోజ, సత్యనారాయణ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

కనగల్: మండల కేంద్రానికి చెందిన చిన్నాల లింగయ్య అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి స్థానిక జెడ్పీటీసీ సభ్యుడు చిట్ల వెంకటేశంగౌడ్ ద్వారా రూ.10వేల ఆర్థిక సాయం అందజేసారు. అదేవిధంగా ఆర్‌కేఎస్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు పిల్లి రామరాజు రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమాల్లో యాదయ్య, శంకర్‌నాథ్, తిరుపతి, గిరి, కిరణ్, జయశంకర్, క్రాంతి, మల్లికార్జున్, పెద్దులు, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఆస్తులు ధారాదత్తం

- నీలగిరిలో ఒక్కొక్కటిగా కరిగిపోతున్న కట్టడాలు, స్థలాలు
- తాజాగా 234 దుకాణాల క్రమబద్ధీకరణకు సిద్ధమైన ప్రభుత్వం
- ఇలా అయితే మిలిగేది మున్సిపల్ ఆఫీస్ ఒక్కటేనని పట్టణ ప్రజల్లో చర్చ

నల్లగొండ టూటౌన్ : నీలగిరి మున్సిపాలిటీకి చెందిన ఆస్తులు ఒక్కొక్కటిగా కరిగిపోతున్నాయి. రాష్ట్రంలోనే అత్యధిక ఆస్తులు (భూములు) కలిగిన మున్సిపాలిటీగా నీలగిరికి పేరుంది. మున్సిపాలిటీ ఆస్తులు కాపాడాల్సిన ప్రజాప్రతినిధులే వాటిని ప్రైవేట్ వారికి ధారాదత్తం చేసే ప్రక్రియను భుజాన వేసుకోవడంతో చివరికి మిగిలేది మున్సిపల్ కార్యాలయం ఒక్కటే అనే చర్చ పట్టణంలో కొనసాగుతోంది. దశాబ్దాల కాలం నుంచి నీలగిరి మున్సిపాలిటీ ఆస్తులు కరిగిపోతుండడంతో రానున్న రోజుల్లో మిగిలి ఉన్న కొద్దిపాటి స్థలాలను కాపాడుకోవడం మున్సిపల్ యంత్రాంగానికి సవాల్‌గానే మారుతుందనే వాదన వినిపిస్తోంది.

గతంలోనే చాలా స్థలాల కేటాయింపు

పట్టణంలోని ఇండోర్ స్టేడియం స్థలం, తెలుగునాడు ఉపాధ్యాయ సంఘానికి కేటాయించిన స్థలం, టీడీపీ కార్యాలయం భవనం స్థలం, లయన్స్ క్లబ్ స్థలం, బీజేపీ కార్యాలయం ప్రహరి గోడ నుంచి ఏబీవీపీ కార్యాలయం వరకు జెడ్పీ వెనుక ఉన్న స్థలం మొత్తం ఒక్కప్పుడు మున్సిపాలిటీకి చెందినదే. అప్పట్లో ఆయా స్థలాలను మున్సిపల్ ఉద్యోగులకు కేటాయించగా వారు తదనంతరం ఇతరులకు విక్రయించుకున్నారు. అదే విధంగా రిజిస్ట్రేషన్ కార్యాలయం ముందు ఉన్న మున్సిపల్ క్వార్టర్స్ కూడా ఉద్యోగులకే కేటాయించినా అది పెండింగ్‌లో పడిపోయింది. అదే విధంగా ప్రకాశం బజారులో పూర్వం కృష్ణా టాకీస్ ఉండేది. ఆ స్థలం మున్సిపాలిటీగా కాగా దానిని అప్పట్లోనే విక్రయించారు. కూరగాయల మార్కెట్ సమీపంలో ఓ పార్టీ భవనం కోసం స్థలం కేటాయించినా అక్కడ భవనం నిర్మించలేదు. ఏ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నా మున్సిపాలిటీ ఆస్తులను కరిగించాయే తప్ప రక్షించలేదనే విమర్శలు ఉన్నాయి.



ప్రకాశం బజారులోని మున్సిపల్ దుకాణాలు

234 షాపులను పెట్టి వెండర్స్‌కు క్రమబద్ధీకరించాలని..

మున్సిపాలిటీకి చెందిన 234 దుకాణాలను పెట్టి వెండర్స్ (234 దుకాణాల్లో ఉన్న వారు తోపుడు బండ్ల వ్యాపారులట) విజ్ఞప్తి మేరకు క్రమబద్ధీకరించడానికి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం కూరగాయ మార్కెట్, రిజిస్ట్రేషన్ కార్యాలయ కాంప్లెక్స్, ఎస్‌పీటీ మార్కెట్ రోడ్డులోని దుకాణాలు, న్యూప్రేమ్ టాకీస్ మాత్రమే ఇప్పుడు మున్సిపాలిటీకి ఆస్తులుగా ఉన్నాయి. న్యూప్రేమ్ టాకీస్ పక్కన స్థలం వక్ఫ్‌బోర్డుదని, మున్సిపాలిటీది అనే వివాదం కూడా ఉంది. రాష్ట్ర ప్రభుత్వం క్రమబద్ధీకరణ కోసం జారీ చేసిన మెమోను ఆధారంగా చేసుకొని తాము లీజుకు పొందిన వాటిని క్రమబద్ధీకరణ చేయాలని ఎవరైనా కోర్టుకు వెళ్తే ఈ ఆస్తులు కూడా ఉంటాయా లేక ప్రైవేట్ పరం అవుతాయా అనే ప్రస్తావన తెరపైకి వస్తోంది. ఇలా మున్సిపాలిటీ చెందిన ఆస్తులను లీజుకు తీసుకున్న వారికి క్రమబద్ధీకరించుకుంటూ పోతే చివరికి మిగిలేది ఒక్క మున్సిపల్ కార్యాలయం మాత్రమే అని చెప్పవచ్చు. రానున్న కాలంలో నీలగిరి మున్సిపాలిటీ కార్పొరేషన్‌గా మారితే కార్పొరేటర్లకు, ఉద్యోగుల సంఖ్యకు అనుగుణంగా పార్కింగ్ సౌకర్యంతో భవనం నిర్మించాలంటే స్థలం కొరత ఏర్పడే అవకాశం ఉందనే చర్చ లేకపోలేదు.

ప్రతి గింజనూ కొనుగోలు చేస్తాం

- నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నల్లగొండ: రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజనూ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులెవరూ ఆందోళన చెందొద్దని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం నల్లగొండ పట్టణ పరిధిలోని ఆర్జాలబావి గోదామును ఆయన పరిశీలించి మాట్లాడారు. ఇప్పటికే 3.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రాష్ట్రంలోనే నల్లగొండ జిల్లా అగ్రస్థానంలో ఉందన్నారు. అందులో కేవలం నల్లగొండ నియోజకవర్గం నుంచే లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం సేకరించిందన్నారు. వర్షాలు పడే అవకాశం ఉన్నందున, ధాన్యం తడవకుండా రాశులపై పట్టాలు కప్పి ఉంచుకోవాలని రైతులకు సూచించారు. కాంటా వేసిన ధాన్యాన్ని లారీలు, ట్రాక్టర్లతో ఎప్పటికప్పుడు గోదాములకు తరలించాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట డీఎస్‌ఓ వెంకటేశ్వర్లు, డీఎం నాగేశ్వరరావు, మిల్లర్లు ఉన్నారు.



గోదాము వద్ద ధాన్యం దిగుమతిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, డీఎస్‌ఓ వెంకటేశ్వర్లు

అక్రమ కేసులను ఎత్తివేయాలి



ఎస్పీకి వినతిపత్రం అందజేస్తున్న జర్నలిస్టులు

నల్లగొండ క్రైం: అక్రమ కేసులను ఎత్తివేయాలని కోరుతూ జర్నలిస్టులు శనివారం ఎస్పీ అపూర్వ రావుకు వినతిపత్రం అందజేశారు. దళితబంధు పథకం గురించి ప్రసారమైన కథనంపై హెచ్ఎంటీవీ యాజమాన్యంతోపాటు పలువురు జర్నలిస్టులపై నకిరేకల్, దేవరకొండ ఎమ్మెల్యేల ఒత్తిడితోనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేశారని పేర్కొన్నారు. టీవీలో ప్రసారమైన వార్తలపై ఆయా నియోజకవర్గాలకు చెందిన ఎమ్మెల్యేల అనుచరులు అసభ్య పదజాలంతో తిడుతూ.. భౌతిక దాడులు చేస్తామని బెదిరింపులకు గురి చేసినట్లు తమ వద్ద ఉన్న పలు ఆధారాలను ఎస్పీకి అందజేశారు. అక్రమ కేసులు తొలగించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు తెలియజేస్తామన్నారు. వినతిపత్రం ఇచ్చినవారిలో హెచ్ఎంటీవీ రీజినల్ కోఆర్డినేటర్ అశోక్‌గౌడ్, టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి, మీడియా ప్రతినిధులు కోటగిరి రామకృష్ణ, అశోక్ రెడ్డి, కిరణ్‌రెడ్డి, రమేష్‌గౌడ్, కిరణ్‌గౌడ్, శ్రీనివాస్, జానయ్య, శంకర్, శేఖర్, యాదగిరి, శేషు, రవిశంకర్, వీఎస్ రెడ్డి, అశ్వక్, ఫయూమ్, రవి, కుంభం వెంకటేశ్వర్లుగౌడ్ ఉన్నారు.

జేపీఎస్‌ల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలి



నల్లగొండలో మాట్లాడుతున్న సుధాకర్‌రెడ్డి

నల్లగొండ టౌన్: జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయడంతో పాటు వారి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం కలెక్టరేట్ ఎదుట జూనియర్, ఔట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న సమ్మె శిబిరాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు. సమ్మెకు సీపీఎం సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు బండా శ్రీశైలం, పి.నర్సిరెడ్డి, కార్యదర్శులు పాల్గొన్నారు.

శాలిగౌరారం: తమ సమస్యలను పరిష్కరించడంతోపాటు ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మండలంలోని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు శాలిగౌరారంలో చేపట్టిన నిరవధిక సమ్మె శనివారానికి 9వ రోజుకు చేరుకుంది. కార్యక్రమంలో మండలంలోని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మర్రిగూడ: ప్రభుత్వం తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ మండల కేంద్రంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు నిర్వహిస్తున్న శాంతియుత నిరవధిక సమ్మె శనివారం 9వ రోజుకు చేరుకుంది. కార్యక్రమంలో షాకీర్, లక్ష్మి, రాకేష్, శిరీష, పార్వతి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి

మునుగోడు: ముంబాయిలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ నివసించిన ఇంటిపై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొమిరె స్వామి డిమాండ్ చేశారు. దాడిని నిరసిస్తూ శనివారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మునుగోడు మండల కేంద్రంలో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాడికి పాల్పడడం హేయమైన చర్య అని, ఈ ఘటనపై సీబీఐ చేత విచారణ జరిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగి శ్రీశైలం, చింతా శివశంకర్, దుబ్బ గోపాల్, పందుల నర్సింహ, పురుషోత్తం, జిల్లా తిరుమల్, గ్యార శ్రీను, పగడాల సైదులు, దప్పు స్వామి, పందుల సురేష్, రుషిపాక రణధీర్ తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఇబ్బందులకు గురిచేయొద్దు

నల్లగొండ టూటౌన్: ఐకేపీ కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని కోరుతూ బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో శనివారం నల్లగొండలో కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు వరికి రూ.25వేల పరిహారం ఇవ్వాలని కోరారు. పండ్ల తోటలు, కూరగాయలకు అధికంగా నష్టం జరిగిందని, ఆ రైతులకు కూడా ఆదుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో లారీలు, హమాలీల కొరత లేకండా చర్యలు తీసుకోవాలని విన్నవించారు. వినతి పత్రం అందజేసిన వారిలో బీజేపీ, కిసాన్ మోర్చా నాయకులు మాదగోని శ్రీనివాస్‌గౌడ్, గోలి మధుసూదన్‌రెడ్డి, వీరెల్లి చంద్రశేఖర్, పోతెపాక లింగస్వామి, గోలి ప్రభాకర్, పాలకూరి రవిగౌడ్ తదితరులు ఉన్నారు.



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ కిసాన్ మోర్చా నాయకులు

రుణ లక్ష్యాన్ని చేరుకోవాలి

నల్లగొండ టూటౌన్: పొదుపు సంఘాలకు రుణాలు ఇప్పించి లక్ష్యం చేరుకునేలా రిసోర్స్‌పర్సన్‌లు కృషి చేయాలని నీలగిరి మున్సిపల్ కమిషనర్ కేవీ.రమణాచారి అన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మెప్మా రిసోర్స్ పర్సన్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నూతన సంఘాల ఏర్పాటుతో పాటు ఇచ్చిన రుణాలను రికవరీ చేయించాలని సూచించారు. వీధి వ్యాపారులకు పీఎం స్వనిధి రుణాలు అందించి వారు ఉపాధి పొందేలా చూడాలన్నానరు. వర్షా కాలంలో వార్డుల్లోని కాలనీల్లో పరిస్థితులను అంచనా వేసి ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. అపార్ట్‌మెంట్లలోని సెల్లార్లలో ఉన్న కరెంట్ ప్యానల్ బోర్డులను పైఅంతస్తుకు మార్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో మెప్మా టీఎంసీ శ్రీనివాస్, సీఓలు జ్యోతి, అనిల్, నర్సింహ, రాజు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

నల్లగొండ టూటౌన్: పట్టణంలో చేపడుతున్న అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ కేవీ.రమణాచారి అన్నారు. శనివారం నీలగిరి పట్టణంలోని హైదరాబాద్ రోడ్, మర్రిగూడ జంక్షన్, ఎన్జీ కళాశాల జంక్షన్ తదితర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలోనే మంత్రి కేటీఆర్ పట్టణానికి రానున్నారని, మర్రిగూడ జంక్షన్ నుంచి పెద్ద గడియారం సెంటర్ వరకు రోడ్డును ప్రారంభిస్తారని తెలిపారు. ఫుట్‌పాత్‌ల మీద చెత్తాచెదారం ఉంచకుండా పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఆయన వెంట మున్సిపల్ ఈఈ రాములు, ఏసీపీ నాగిరెడ్డి, డీఈలు అశోక్‌కుమార్, వెంకన్న, నరసింహారెడ్డి, సానిటరీ ఇన్‌స్పెక్టర్లు శంకర్, శ్రీనివాస్ ఉన్నారు.



సమావేశానికి హాజరైన రిసోర్స్‌పర్సన్‌లు, మాట్లాడుతున్న కమిషనర్ రమణాచారి

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

- అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు

నకిరేకల్: అకాల వర్షాలు కురుస్తున్నందున అన్ని ధాన్యం కేంద్రాల్లో కొనుగోళ్లు వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు ఆదేశించారు. శనివారం ఆయన నకిరేకల్ వ్యవసాయ మార్కెట్‌లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి మాట్లాడారు. కొనుగోలు కేంద్రానికి వచ్చిన ప్రతి ధాన్యం గింజనూ కొంటామని, రైతులు అధైర్యపడొద్దన్నారు. ఆయన వెంట తహసీల్దార్ ప్రసాద్‌నాయక్, కేంద్ర నిర్వాహకులు తండు వెంకన్న గౌడ్ ఉన్నారు.

బస్తాలను వెంటనే ఎగుమతి చేయాలి

కట్టంగూర్: కొనుగోలు కేంద్రాల్లో కాంటా వేసిన ధాన్యం బస్తాలను వెంటనే మిల్లులకు ఎగుమతి చేయాలని డీఆర్‌డీఓ కాళిందిని అధికారులను ఆదేశించారు. శనివారం మండలంలోని కురుమర్తిలో గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె పరిశీలించి రైతుల సమస్యలు తెలుసుకొని మాట్లాడారు. లారీల కొరత లేకుండా మిల్లర్లు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం ఆ గ్రామంలోని నర్సరీ, పల్లె ప్రకృతి వనాన్ని ఆమె పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ పోర్లు సునిత, ఏపీఎం వినోద, ఏపీఓ కె.రాం మోహన్, సీసీ శంకర్, ఎస్ఆర్‌పీ స్వాతి, వీఓఏ సాయి తదితరులు ఉన్నారు.



నకిరేకల్ : మార్కెట్‌లో ధాన్యాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు

ఎప్పటికప్పుడు దిగుమతి చేసుకోవాలి

కనగల్: ఐకేపీ కేంద్రాల నుంచి వచ్చిన ధాన్యాన్ని మిల్లర్లు ఎప్పటికప్పుడు ధాన్యం దిగుమతి చేసుకోవాలని తహసీల్దార్ శ్రీనివాస్‌రావు సూచించారు. శనివారం మండలంలోని కురంపల్లి గ్రామంలో ఉన్న మహవీర్ పార్‌బాయిల్డ్ రైస్ మిల్లులో తాలు, మాయిచ్చర్ పేరుతో ధాన్యం దిగుమతి కాకపోవడంతో రైతుల ఫిర్యాదు మేరకు పరిశీలించి ధాన్యం దిగుమతి వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మిల్లులో ఇప్పటి వరకు 60వేల క్వింటాళ్ల ధాన్యం దిగుమతి అయిందన్నారు. శనివారం 25లారీలకు గాను 10లారీల ధాన్యం దిగుమతి అయిందని, మిగతా 15లారీలకు సంబంధించిన ధాన్యం దిగుమతి జరుగుతుందన్నారు. ఆయన వెంట ఆర్ఐ యాదగిరి పాల్గొన్నారు.



తిప్పర్తి మండలం మామిడాలలో ఐకేపీ సెంటర్ నిర్వాహకులతో మాట్లాడుతున్న ఏపీఎం శ్రీదేవి

రైతుల నుంచి డబ్బులు డిమాండ్ చేయొద్దు

రామగిరి(నల్లగొండ): ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి డబ్బులు డిమాండ్ చేయొద్దని ఏపీఎం శ్రీదేవి అన్నారు. 'ధాన్యం లారీ కదలాలంటే డబ్బులు ఇవ్వాల్సిందే' అనే శీర్షికతో శనివారం సాక్షి దినపత్రికలో తిప్పర్తి మండలం మామిడాల ఐకేపీ కేంద్రం గురించి వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. దీంతో వెంటనే ఏపీఎం శ్రీదేవి మామిడాల ఐకేపీ సెంటర్‌ను సందర్శించారు. లారీ డ్రైవర్లు బస్తాకు రూపాయి ఇస్తే తప్ప ధాన్యాన్ని మిల్లులు తరలించమని డిమాండ్ చేసిన విషయంపై కేంద్ర నిర్వాహులతో చర్చించి వివరాలు తెలుసుకున్నారు. ట్రాన్స్‌పోర్టు కాంట్రాక్టర్‌తో మాట్లాడి వెంటనే సెంటర్‌కు లారీలను పంపాలని చెప్పారు. రైతులను డబ్బులు డిమాండ్ చేస్తే మా దృష్టికి తీసుకురావాలన్నారు.

ఎస్సీ వర్గీకరణపై మాయావతి వైఖరి తెలపాలి



శాలిగౌరారంలో మాట్లాడుతున్న బోడ సునిల్

నల్లగొండ టౌన్: హైదరాబాద్‌లో ఆదివారం జరిగే బహిరంగ సభలో బీఎస్పీ అధినేత్రి మాయావతి ఎస్సీ వర్గీకరణపై తన వైఖరిని స్పష్టం చేయాలని ఎంఎస్‌పీ జిల్లా నాయకులు బకరం శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ జిల్లా కోకన్వీనర్ ఇరిగి శ్రీశైలం డిమాండ్ చేశారు. శనివారం నల్లగొండలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణపై మాయావతి సరైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడిని తీసుకొచ్చి ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధతను తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో కురపాటి కమలమ్మ, బొజ్జ దేవయ్య, కత్తుల సన్నీ, మాసారం వెంకన్న, నాగరాజు, సాయి, కొండల్, శ్రీను పాల్గొన్నారు.


స్పష్టమైన ప్రకటన చేయాలి

శాలిగౌరారం: హైదరాబాద్‌లో ఆదివారం జరిగే బీఎస్పీ బహిరంగ సభలో ఆ పార్టీ అధినేత్రి మాయావతి ఎస్సీ వర్గీకరణ పట్ల స్పష్టమైన వైఖరిని ప్రకటించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి బోడ సునిల్ అన్నారు. మండలకేంద్రంలో శనివారం నిర్వహించిన ఎమ్మార్పీఎస్ తుంగతుర్తి నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ సాధన ఉద్యమానికి దేశంలోని రాజకీయ పార్టీలన్నీ మద్దతు తెలిపితే బీఎస్పీ ద్వంద్వ వైఖరితో వ్యవహరిస్తుందన్నారు. సమావేశంలో ఎంఎస్‌పీ ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్‌చార్జి కందుకూరి సోమన్న, ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి బొజ్జ సైదులు, ప్రతినిధులు కందుకూరి శ్రీను, పాయిలపాక దాసు, ప్రదీప్, అయిలపాక శ్రవణ్, సోమయ్య, జి.వెంకన్న, నాగరాజు పాల్గొన్నారు.

రేపటి నుంచి సొడమ్మ జాతర

కేతేపల్లి: కేతేపల్లిలో యాదవులకు ఆరాధ్య దైవమైన సొడమ్మ జాతరకు స్థానిక యాదవ భక్తులు ఏర్పాట్లు పూర్తి చేశారు. రెండేళ్లకు ఒకసారి నిర్వహించే ఈ జాతర సోమవారం తెల్లవారుజామున ప్రారంభం కానుంది. రెండు రోజుల పాటు నిర్వహించే ఈ జాతరకు శ్రీసొడమ్మ, లింగమంతుల స్వామి, పోతురాజు ఆలయాలను ముస్తాబు చేశారు. స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సహకారంతో ఆలయ ఆవరణలో సీసీ రోడ్డు వేశారు. యాదవులంతా సామూహికంగా సోమవారం తెల్లవారుజాము నుంచే ఆలయం వద్దకు చేరుకుని అమ్మవారికి బోనాలు సమర్పిస్తారని ఉత్సవ నిర్వాహకులు తెలిపారు. మంగళవారం మాణికమ్మ వేషధారణ, పట్నం ముగ్గు, పొదుపు గొర్రె కార్యక్రమాలు నిర్వహించటం ద్వారా జాతర ముగుస్తుందని నిర్వాహకులు పేర్కొన్నారు.

జీపీ కార్మికులను క్రమబద్ధీకరించాలి



సమ్మె చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులు

శాలిగౌరారం: ఎన్నో ఏళ్లనుంచి అరకొర వేతనాలతో పనిచేస్తూ తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్న గ్రామ పంచాయతీల కార్మికులను క్రమబద్ధీకరించి ఆదుకోవాలని పంచాయతీ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు గూని గంగరాములు డిమాండ్ చేశారు. ఈ మేరకు గ్రామ పంచాయతీ కార్మికులు శాలిగౌరారం ఎంపీడీఓ కార్యాలయం వద్ద రెండో రోజు శనివారం నల్లబ్యాడ్జీలు ధరించి చేపట్టిన నిరవధిక సమ్మెలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామ పంచాయతీ కార్మికులకు సంబంధించిన మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. కార్మికుల కనీస వేతనాన్ని రూ.21,500లకు పెంచాలని, ఆ వేతనాన్ని ప్రభుత్వం గ్రాంటు నుంచి నేరుగా కార్మికుల ఖాతాల్లో జమచేయాలని అన్నారు. కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ, జీవిత బీమా సౌకర్యం కల్పించాలన్నారు. సమ్మెలో ఆ సంఘం మండల అధ్యక్షుడు మందుల సాయిలు, ఉపాధ్యక్షుడు బోడ నర్సింహ, కార్యదర్శి చర్లపల్లి వెంకటేశ్వర్లు, కోశాధికారి మద్ది మల్లేష్, మండలంలోని గ్రామ పంచాయతీల కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ నిరసన ర్యాలీని జయప్రదం చేయాలి



నకిరెకల్‌లో మాట్లాడుతున్న దైద రవీందర్



నల్లగొండలో సమావేశమైన కాంగ్రెస్ నాయకులు

నకిరేకల్: కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఈ నెల 8న హైదరాబాద్‌లోని సరూర్‌నగర్‌లో నిర్వహించేన్న నిరుద్యోగ నిరసన ర్యాలీ, యువ సంఘర్షణ సభను జయప్రదం చేయాలని టీపీసీసీ నేత దైద రవీందర్ కోరారు. నకిరేకల్‌లో శనివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసి మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నాయకత్వంలో నకిరేకల్ నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున నిరుద్యోగులు తరలి వెళ్లాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు యూసప్, చెనగాని రాజశేఖర్‌గౌడ్, నల్లగొండ మహేష్, సాయి, పందిరి సతీష్ తదితరులు ఉన్నారు.

యువ సంఘర్షణ సభను విజయవంతం చేయాలి

నల్లగొండ: హైదరాబాద్‌లోని సరూర్‌నగర్‌లో ఈనెల 8న జరిగే నిరుద్యోగ నిరసన ర్యాలీ, యువ సంఘర్షణ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు జిల్లపల్లి పరమేష్, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు ఆదిమల్ల శంకర్ పిలుపునిచ్చారు. శనివారం నల్లగొండలోని ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నిరుద్యోగ నిరసన గర్జనకు ఏఐసీసీ కార్యదర్శి ప్రియాంక గాంధీ హాజరవుతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు దుబ్బాక నరసింహారెడ్డి నాయకత్వంలో నిరుద్యోగ నిరసన ర్యాలీకి నల్లగొండ నుంచి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నిరుద్యోగులు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఆ పార్టీ నాయకులు అల్లి సుభాష్ యాదవ్, సుంకిరెడ్డి వెంకట్‌రెడ్డి, పిన్నపురెడ్డి జానిరెడ్డి, చర్లపల్లి గౌతం, ఎస్సీసెల్ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు శంకర్, మండల అధ్యక్షుడు మధు, న్యాయవాది నాంపల్లి నరసింహ పాల్గొన్నారు.

బస్ షెల్టర్ నిర్మాణానికి భూమిపూజ



వట్టిమర్తిలో పూజ చేస్తున్న గ్రామస్తులు

చిట్యాల: గతంలో హైవే విస్తరణలో తొలగించిన మండలంలోని వట్టిమర్తి గ్రామంలోని బస్‌స్టేజీ వద్ద గల బస్‌షెల్టర్ నిర్మాణానికి శనివారం ఆ గ్రామస్తులు భూమిపూజ చేశారు. ఇటీవల నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తన జన్మదినం సందర్భంగా ఈ బస్‌షెల్టర్ నిర్మాణానికి నిధుల మంజూరుకు హామీ నివ్వడంతో భూమిపూజ ప్రారంభించినట్లు గ్రామస్తులు తెలిపారు. కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు పోలా పెద్దయ్య, బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నర్రా శ్రీకాంత్‌రెడ్డి, మండల బీఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మేడి రాజు, ఏఎంసీ డైరెక్టర్ పర్నే నరేందర్‌రెడ్డి, నాయకులు ఏళ్ల సత్యనారాయణరెడ్డి, లెంకల సత్తిరెడ్డి, మేడి కృష్ణయ్య, నర్రా నరేందర్‌రెడ్డి, బూరుగు ముత్యం శెట్టి, నర్సింహ, మేడబోయిన లింగయ్య, పల్లపు పెంటయ్య, నర్రా భిక్షంరెడ్డి, జాల ప్రకాష్ పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

నార్కట్‌పల్లి: బ్రాహ్మణవెల్లెంల ప్రాజెక్టు ట్రయల్ రన్ నిర్వహించడాన్ని హర్షిస్తూ మండలంలోని ఏపీ లింగోటం గ్రామ రైతులతో కలిసి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్‌రెడ్డి శనివారం సీఎం కేసీఆర్, మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య చిత్రపటాలతో కూడిన ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పనస వెంకటయ్య, ఆ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు గండమల్ల నర్సింహ, నాగేష్, ఆంజనేయులు, కన్నెబోయిన నర్సింహ, శివ, ఏడుకొండలు, యాదగిరి, నర్సిరెడ్డి, బైరెడ్డి శ్యామ్, గట్టిగుండ్ల నర్సింహ పాల్గొన్నారు.

చేనేతల అభివృద్ధికి క్లస్టర్ స్కీం సర్వే

కనగల్: కేంద్ర ప్రభుత్వం చేనేత కార్మికుల అభివృద్ధికి అందించే పరికరాల కోసం నిర్వహించే క్లస్టర్ స్కీం సర్వేలో భాగంగా శనివారం కనగల్ మండలం శాబ్దుల్లాపురం, రేగట్టె, నల్లగొండ మండలం నర్సింగ్‌భట్ల గ్రామాల్లో జిల్లా టెక్స్‌టైల్స్ ఏడీ ద్వారక్ చేనేత మగ్గాలను పరిశీలించారు. మగ్గాల్లో భాగంగా ఫ్రేమ్‌లూమ్ (స్టాండ్ మగ్గం), ఆసు యంత్రం, వర్క్‌షెడ్, జగట్ ఎలక్ట్రానిక్ మిషన్లలో ఏ పరికరం కావాలో చేనేత కార్మికులను అడిగి తెలుసుకున్నారు. ఫిబ్రవరిలో చేనేత పరికరాల కోసం హైదరాబాద్ టెక్స్‌టైల్స్ కమిషనర్ వద్ద చేనేత కార్మికులు దరఖాస్తు చేసుకున్నారని.. అందులో భాగంగా క్లస్టర్ స్కీం సర్వే చేపట్టినట్లు ఏడీ తెలిపారు. కార్యక్రమంలో ఏడీఓ గీతారాణి, చేనేత కార్మికులు తిరందాసు కనకయ్య, గంజి శంకరయ్య, సంగెపు మల్లయ్య, గంజి పవన్‌కుమార్ పాల్గొన్నారు.



శాబ్దుల్లాపురంలో చేనేత మగ్గాలను పరిశీలిస్తున్న ఏడీ ద్వారక్